# కర్నూలు | నంద్యాల
# వార్త

1 జూన్ 2025 ఆదివారం పేజీలు 4


## ఇబ్బందులు అధిగమించి.. మాటప్రకారం పింఛన్లు



– పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్

**కర్నూలు మున్సిపల్, మే 31, ప్రభాతవార్త:** దేశంలోకెల్ల అధికమొత్తంల సామాజిక భద్రత పింఛను్లు పంపిణి చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగరిలో మంత్రి నగరపాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబుతో కలిసి పలువురు లబ్ధిదారులకు పింఛన్లుపంపిణి చేశారు. పింఛన్లు నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్ధిదారులను అరాతీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామిఇచ్చారు. బి నాగమ్మక్క, సంధ్యాపోగు సుకుమార్, వడ్డె లక్ష్మిదేవి,యు లక్ష్మన్నలకు వృద్ధాప్య, కె ద్యాని వి రామకృష్ణలకు దివ్యాంగుల పింఛన్లు అందజేశారు ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలు దృష్టిలో వుంచుకొని ఎన్ని ఆర్థిక ఇబ్బందులునా ్న వారికి క్రమం తప్పకుండా ప్రతినెల 1న ఆ రోజు సెలవురోజు ఒకరోజు ముందు పింఛన్లు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి అటంకం లేకుండా పకా ్క ప్రణాళిక పెన్షన్ల పంపిణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పెన్షన్ల కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తుంది ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తొలిదశలో 1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సామాజిక పింఛన్ల పంపిణి వృద్దులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రభుత్వం ప్రతినెల పింఛన్ల నగదు అందిస్తున్నారు.

---

## జాతీయ రహదారి 340సి రహదారి పనులలో..
# నాణ్యత లోపించింది

– పూర్తి విచారణ చేపడుతాం
– రోడ్లు భవనాల శాఖమంత్రి బీసి జనార్ధన్‌రెడ్డి

**నందికొట్కూరు,మే 31,ప్రభాతవార్త:** అస్తవ్యస్తంగా నాణ్యత లేకుండా నాసిరకం మెటీరియల్‌తో వేసిప జాతీయ రహదారి 340సిని రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసి జనార్ధన్‌రెడ్డి పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని అన్నారు. శనివారం ఎన్‌హెచ్‌వే 340సి రహదారిని 10.బొల్లవరం, బ్రాహ్మణకొట్కూరు వద్ద మట్టికొట్టుకు పోయి రాళు తేలిన ప్రాంతాన్ని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్యతో కలిసి పరిశీలించి జాతీయరహదారి పక్కన కుంగిపోయి ప్రమాదకరంగా మారిన గుంతలను చూచి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నాణ్యత లేని మట్టిని వాడడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని నాణ్యతపై రాజీ లేకుండా పనులు చేయాలని ప్రభుత్వం ఉందని దీనిపై సి.ఎం.దృష్టికి తీసుకొని పోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీనిపై పూర్తియిలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సంభంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామాలకు సర్వీసు రోడ్లు వేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



---

# రూ.103.35 కోట్ల రూపాయల..పెన్షన్లు పంపిణీ..!

- భర్త మరణించిన 2319 మంది మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు
- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్



**కర్నూలు, మే 31, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూన్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 200 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.35 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు నగరంలోని దేవనగర్ లో జాన్సీ రాణి, సల్మాబీ లకు వృద్ధాప్య పెన్షన్, తోట మీనాక్షి, ఆది లక్ష్మీ లకు వితంతువు పెన్షన్, నిర్మల, శివ శంకర్ లకు వైకల్య పెన్షన్, షేక్షావలి కి బోదకాలు ట్రీట్మెంట్ కి సంబంధించిన పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కువ సంఖ్యలో పెన్షన్ లు పంపిణీ చేస్తున్న జిల్లా కర్నూలు జిల్లా అని తెలిపారు. జూన్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లను పంపిణీ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. భర్త లేదా భార్య పెన్షన్ తీసుకుంటూ అకస్మాత్తుగా మరణించినట్లయితే వెంటనే వితంతువు పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి పరిగణన లోనికి తీసుకుని అలాంటి వారికి వెంటనే పెన్షన్లు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. 1.12.2023 నుండి 31.11.2024 వరకు భర్త మరణించిన మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాలో 2319 మందికి జూన్ 12 వ తేదీన వితంతు పెన్షన్ల ను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ తెలిపారు... పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని





అద్దె ఇ ళ్ళు అయినట్లయితే ఇంటి పట్టా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. సచివాలయ సిబ్బంది ఒక డ్రైవ్ మోడ్ లో వారి నుండి దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు,డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## శ్రీశైలంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త** ఏపి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ శ్రీశైలంకు శనివారంనాడు చేరుకున్నారు.వీరికి శ్రీశైలంలోని భ్రమరాంబిక అతిధి గృహం వద్ద శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మరా ్యదపూర్వకంగా కలసి పుష్పగుచ్చంను అందజేసారు.ఈక్రమంలోనే మంత్రి మల్లికార్జున మండపం నందు జరిగిన పుణ్యశ్లోక అహల్యబాయి హోల్కర్ 300 జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.మంత్రితో పాటు శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వేడుకల్లో పాల్గోని జ్యోతిప్రజ్వలన గావించారు.తదుపరి.జయంతి వేడుకల్లో ఇరువురు ప్రముఖులు ప్రసంగించారు.



---

## కాసులకు కక్కుర్తి పడుతున్న..
# కొందరు వైసిపి కౌన్సిలర్లు..!?

: మేము చైర్మన్ అయిన తర్వాతనే నీ బిల్లులకు మేము సహకరిస్తాం
: మాకు కమిషన్లు అప్పజెప్పండి. చైర్ పర్సన్ తో మేము పనులు చేయిస్తాం..!



**ఆదోని మే 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ అధికారంలో లేకపోయినా.ఆదోని మున్సిపాలిటీ లో వైసిపి కౌన్సిలర్లు మాత్రం వైయస్సార్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైయస్సార్ పార్టీలో కొందరు పెత్తందార్ల నుండి మాకు స్వేచ్ఛ వచ్చిందా అని కొంతమంది వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు వైసిపి పార్టీని విడి బిజెపి కండువా వేసుకున్నారు. ఇటీవల పట్టణంలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భర్త నా భార్య స్థానికంగా కౌన్సిలర్ అయిన కౌన్సిలర్లను ప్రజల దగ్గర కలవనీయకుండా గతంలో ఆ ఏరియా స్థానికుడు ఒక వైసీపీ నాయకుడు ప్రజలను కలవనీయకుండా ఉండేవాడని ఈ విషయాన్ని కౌన్సిలర్ భర్త స్వయానా స్టేజ్ పైనే కంటతడి పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం పాఠకులకు ఇదితమే మున్సిపాలిటీ పరిధిలో పెరిగిన జనాభా లెక్కల ఆధారంగా మున్సిపల్ లో పారిశుద్ధ కార్మికులు దాదాపు 53 మంది కార్మికులు కావాల్సిన అవసరం ఉంది. పారిశుద్ధ కార్మికులను విధుల్లో తీసుకునేందుకు కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పాస్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రభుత్వానిబంధనల ప్రకారం పారిశుద్ధ కార్మికులను వీధుల్లోకి తీసుకోవాల్సి ఉంటుంది అయితే కొందరు వైసీపీ కౌన్సిలర్లు దీన్ని ఆసరాగా తీసుకొని మున్సిపల్ చైర్ పర్సన్ వైసిపి పార్టీ వాళ్లే మేము చెప్పిందే మున్సిపాలిటీలో జరుగుతుందని కొందరు వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని పట్టణంలో కొందరితో బేర సరాలు ఒప్పందాలు కుదురుచుకున్నట్లు సమాచారం ఆదోని మున్సిపాలిటీ చైర్మన్ మాది మేము చెప్పిన వారికి పనులు అని కొంతమంది కాంట్రాక్టర్లతోను మరియు 53మంది కాంట్రాక్టు ఉద్యోగాలు మేము చెప్పిన వారికే వస్తాయి కొంతమంది అమాయక ప్రజలతోను బేరాలు కుదుర్చుకుని చైర్మన్ మార్పు జరిగిన తర్వాత పారిశుద్ధ కార్మికులను 53 మందిని తీసుకోవాల్సిందిగా ప్రతిపాదనను పంపారు అని ఆరోపణలు..! ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను గత ఆరు నెలల నుండి వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలు.కావాలని కొంతమంది అప్పటి చైర్మన్ శాంతమ్మను అవిశ్వాస తీర్మానంతో పదవి పోగొట్టడానికి వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం చేశారని ఆదోని మున్సిపాలిటీ నూతన చైర్మన్గా వచ్చే వారితో తమపనులను చేసుకోవడానికి వీలు ఉంటుందని ఉద్దేశంతోనే అప్పటి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకనే పరిశుద్ధ కార్మికులను అమాయక ప్రజలతో ఆదోని మున్సిపాలిటీలో ఇప్పటివరకు దాదాపు20 నుంచి 35 మంది తో ఒక్కొక్కరి దగ్గర నుంచి దాదాపు రు లక్షల్లో డబ్బులు వసూలు చేసి మీకు మున్సిపాలిటీలో పనులు ఇస్తాం విధుల్లో ఎక్కిస్తామని మాయ మాటలు చెప్పి వారితో డబ్బులు వసూలు చేసినట్లు గత కొద్ది రోజులుగా ఆరోపణ వినిపిస్తున్నాయి ఇందులో..

• వివరాలు 2లో

---

# ఆధ్యాత్మిక సాధనకు యోగా ఎంతో దోహదంచేస్తుంది : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై ఆరోగ్యాని ్న పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సూచించారు. శనివారం శ్రీశైలక్షేత్రంలోని గంగాధర మండపం నుంచి నంది సర్కిల్ వరకు 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి, జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, తదితరులు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువు గంధవళ ్ళ బాలసుబ్రమణ్యం యోగాను చేయించారు. ప్రముఖ సంస్కృత పండితులు హయాగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21వరకు నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నార న్నారు. జిల్లాలో శనివారం శ్రీశైలం, జూన్7న మహానంది, 13న



బెలుంగుహలు, 18న అహోబిలం, 20న పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈనెల 16న నంద్యాల పట్టణంలో సుమారు 10వేల మంది ఉద్యోగులు, సిబ్బందితో యోగసనాలు అభ్యసించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 21న సుమారు 8లక్షల మందితో యోగా కార్యక్రమంలో భాగస్వామ్యులు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం ఎంఎల్ ఏ బుడ్డారాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయన్నారు. తాను ప్రతిరోజు యోగాభ్యసనాలు నిర్వహించి ఆయుష్షును పెంచుకుని ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషిచేస్తానని తెలిపారు. జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లా తరపున అత్యధికమంది యోగాభ్యసనాలు చేసేందుకు అన్ని స్థాయిల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. మోగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సాధకులను అభినందించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటియోగా కార్యక్రమాన్ని శ్రీశైల దేవస్థానంలో నిర్వహిచడానికి అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. యోగాగురువు గంధవళ్లబాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి ఆసనానికి వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగా వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అభ్యాసకులచే యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు, స్థానిక చెంచుగిరిజనులు, యాత్రికులు, తదితరులు పాల్గొన్నారు.

---

## లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపించింది : రాష్ట్రమంత్రి ఫరూక్

**నంద్యాల మే 31, ప్రభాతవార ప్రతినిధి** పెన్షన్ల పంపిణీ చేస్తున్నప్పుడు లబ్దిదారుల కళ్లలో ఆనందం కనిపించిందని రాష్ట్రన్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల 10వ వార్డు నశ్యంవీధిలో బిసిసెల్ రాష్ట్ర అధికారప్రతినిధి గోవిందునాయుడు ఆధ్వర్యంలో మంత్రి ఇంటింటికివెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.అనంతరం ఫరూక్ మాట్లాడుతూ రూ.200 ఉన్న పెన్షన్ రూ.1000 చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అలాగే రూ.1000 ఉన్న పెన్షన్ రూ.2వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అని కొనియాడారు. రూ.2000ను రూ.3000లకు పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారన్నారు. ఏట రూ.250 పెంచుతూ ప్రజలకు నమ్మకద్రోహం చేశారని విమర్శించారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం రూ.3వేల పెన్షన్‌ను 4వేలకు పెంచుతూ మూడునెలల ముందే రూ.1000 చొప్పున రూ.7వేలు అధికారం చేపట్టిన మొదటినెలలోనే పంపిణీ చేశారన్నారు. అలాగే ప్రతినెల 1వతేదీనే వారికి పెన్షన్‌ను



అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్త ంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జూన్1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందు అంటే ఈనెల 31న నంద్యాలలో పెన్షన్లు పంపిణీచేశామన్నారు. నంద్యాలలో అన్ని వార్డులలో, గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు దగ్గరుండి లబ్దిదారులకు పెన్షన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పెన్షన్ లబ్దిదారులకు అల్పాహారవిందును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జి కమీషనర్ వెంకటదాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్.ప్రసాద్, నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్‌ఖలీల్, 19వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్‌మున్నా, 15వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ఆజ్మీర్, మిద్దెహుసేన్, 10వవార్డు టిడిపి నాయకులు ఫయాజ్, అసిఫ్, సమీయుల్లా, హుస్సేన్ వలి, మాబాష, జాకీర్, మున్సిపల్ అధి కారులు, సచివాలయ సిబ్బ ంది, టిడిపినాయకులు, కార్యర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

---

## క్రికెట్ బుకీలు అరెస్ట్ 91 లక్షల నగదు స్వాధీనం



: 7 మొబైల్ ఫోన్ లు సీజ్

**కర్నూలు, మే 31, ప్రభాతవార్త :** ఆదోని కేంద్రంలో క్రికెట్ బెట్టింగ్లు నిర్వహించే ఏడుగురు బుకీలను ఆదోని పోలీసులు అరెస్టు చేశారు. నెల 18వ తేది సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడి కి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై దాడులు చేశారు. ఆ ముఠాపై దాడి చేసి ఎస్. ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయిలు పారిపోయారు. అతని నుండీ నగదు 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నంబర్ 79/2025 గా క్రికెట్ నిర్వహణకు సంబంధించిన సెక్షన్ల మేరకు కేసు నమోదు చేశారు. తదుపరి టెక్నాలజీ ఆధారంగా దొరికిన సమాచారం మేరకు సిఐ శ్రీ రామ్ మరియు సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు, ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు గాలించి 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 07 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీన పరచుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆదోని పట్టణానికి చెందిన మసీదుపురా ఇస్మాయిల్ మసీదుపుర ఇస్మాయిల్ , బోయ మహానంది, చిక్బల్లాపూర్ కు చెందిన బోయ రమేష్, ఒంగోలుకు చెందిన శ్రీనివాసరావు, అడ్డాల కళ్యాణ్, హైదరాబాదుకు చెందిన రఘు ఆచారి ఉన్నారు.

---

## సుండిపెంట ప్రభుత్వ.. వైద్యశాలను సందర్శించిన మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,మే31,ప్రభాతవార్త** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం,శ్రీశైలం మండలం,సుండిపెంట ప్రభుత్వ వైద్యశాలను శనివారంనాడు ఏపి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్,శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డిలు కలసి వైద్యశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్ధమై వచ్చిన మంత్రి సుండిపెంట వైద్యశాల స్థితిగతులపై అక్కడి వైద్యులను అడిగితెలుసుకున్నారు.అదే విధంగా వైద్యశాలలోని సేవలు,మరియు సిబ్బంది పనితీరు,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అడిగితెలుసుకున్నారు.



# మాది పేదల ప్రభుత్వం.. వారి సేవలోనే తరిస్తాం: మంత్రి బిసి

**నంద్యాల, మే 31,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రాన్ని ఎంతో మంది మంత్రులుగా పని చేశారు. వారు పోటోకాల ప్రకారము ఉదయం 10గంటలలు దాటిన పిదప అరాముగా శంకుస్థాపనలు, ప్రారంబోత్స వాలు చేస్తుంటారు కాని ఇక్కడ ఉన్న మంత్రి ఉదయం రాజదానిలో ఉంటే రాత్రికి నియోజక కేంద్రములో ఉంటారు ఉన్నా ఊరక ఉంటారంటే అదీలేదు. రాత్రి 11గంటలకు వరకు ప్రజాదర్బాము.సరే ఉదయం 10గంటల తర్వాత నిద్రి లేసా_డంటే అది కాదు ఉదయం 5గంట నుండే ప్రజాసమస్యలు వింటు అప్పుడు కూడా దర్బారు నిర్వహించడము వెంటనే తిరిగి 10లేక 11గంటలకే రాజదానిలో కనిపిస్తుంటారు అ మంత్రి ఎవరో కాదు రోడ్డు భవనాలు, పెట్టుబడులు,మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి.ఈయన అందరి మంత్రుల లాగా అరాముగా లేచి ప్రజలకు సేవ చేసే మనిషి కాదు. ఉదయము 6గంటలనుండే ప్రజా సేవలో నిమగ్నము అవుతారు. ఇటీవల మూడు రోజుల పాటు కడపలో మహానాడు వేడుకలు జరిగాయి. అక్కడ నాల్గు రోజుల ముందునుండే ఉంటు ఏర్పాట్లు చేశారు. అన్నింటి కంటే ముఖ్యంగా అక్కడ ఏ మంత్రి చెయ్యని చెయ్యలేని పనిని అంటే ఏకంగా పార్టీకి రూకోటి రూపాయలు విరాళం అందించారు. మహానాడు 29వ తేది రాత్రికి ముగిసిన వెంటనే 30వ తేది ఉదయము 8గంటకే నందవరములో ఓ




కార్యక్రములో పాల్గొన్నారు. అనంతరము కొలిమిగుండ్ల మండలం పాల్గొని రాత్రి 8గంటలకే తిరిగి ప్రజాదర్బారులో పాల్గొని11గంటల వరకు నిర్వహించారంటే ఒక్క సారి మనము అలోచించాల్సిన విషయమే 31వ తేది ఉదయాన్నే బనగానపల్లె మండలంలోని పలుకూరులో పించనుల పంపిణీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ యన్‌టిఆర్ భరోసా పించనులు అందించారు. ఇక్కడ చాలా కాలంనుండి మంచానికే పరిమితమై ఒక దివ్యాంగురాలు వద్దకు వెల్లి చేతపట్టి లేపి మరీ పించను అందించడమంటే ఈయన సంస్కారము ఏపాటిదో అర్ధము అవుతుంది.అటు వెంటనే అక్కడే ఉన్న దేవాలయంలో దర్శణము అనంతరము పాణ్యం మండలంలోని నిర్మాణములో ఉన్న వంతెన పనులను పరిశీలించడము అక్కడి అదికారులను మందలించడము అనంతరము నందికోట్కూరు మండలంలో రోడ్డు పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అక్కడి అదికారులపై అగ్రహాము వ్యక్తం చేశారు.నేషనల్ హైవే 340 సి పనుల్లో నాణ్యతలోపిస్తే సహించను నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తు అదికారులపై అగ్రహంవ్యక్త చేశారు. హావేరోడ్డుకు ఇరువైపుల నాణ్యత లేని మట్టిని కాంట్రాక్టరువాడటముతో కోతకు గురి అవుతుందని గతంలో కూడా ఈకాంట్రాక్టరు నాణ్యత లేని పనులు చేశారని అసహనము వ్యక్తం చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మాది పేదల ప్రభుత్వం వారికి కోసం నిరంతరము శ్రమిస్తాం ప్రజులు చెల్లిస్తున్న పన్నులకు జవాబు దారీగా ఉంటామని అవినీతికి అమడదూరములో ఉంటామన్నారు.అలాగే రాష్ట్రానికి 10బారీ పారిశ్రామిక పార్కులు వస్తున్నాయని చెప్పారు. 40,12,46 ఎకరాల్లో పార్కులు ఏర్పాటకు ఈఓఏ కు ఏపి ఐఐసి జారీ చేసిందని చెప్పారు. రాష్ట్రంలో విశాఖ-చెన్నై, హైదరాబాదు- బెంగుళూరు పారిశ్రామిక కారిడార్లకు సమీపములో పీపీపి విదానములో అంతర్జాతీయ ప్రమాణాలతో 10 బారీ ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేస్తునా ్నమన్నారు. వీటిని జూన్ 6లోగా బిడ్ల



# బొమ్మిరెడ్డి పల్లెలో ఏబీఎన్ చర్చి 29వ వార్షికోత్సవం వేడుకలు

**వెల్దుర్తి, మే 31, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో ఏబీఎన్ చర్చ్ 29వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక సంఘ కాపరి సమూయేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కర్నూలు సి క్యాంప్ ప్రార్థన మందిరం సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కరుణా సాగర్ ముఖ్య ప్రసంగికులుగా హాజరయ్యారు సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో దేవుని పిల్లలు సామాజికంగా ఆధ్యాత్మికంగా ఆర్థికంగా వర్థిల్లాలని విశ్వాసుల తమ హృదయాలను ఆలయంగా మార్చుకొని దేవుని ఆరాధించాలని సూచించారు ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి మాట్లాడుతూ క్రైస్తవ బోధనలు అందరికీ చాటి చెప్పి అందరిని సన్మార్గంలో నడిపించేందుకు ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు



# కబ్జాదారుడు నుండి స్మశాన వాటిక భూముని కాపాడండి.

**: వైయస్సార్ సిపి రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి డిమాండ్.**

**ఎమ్మిగనూరు రూరల్ మే 31 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూల్ రహదారిలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక అక్రమ దారులను ప్రోత్సహిస్తున్న వారిని వైయస్సార్సీపి రైతు విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ రుద్ర స్మశాన వాటికను కబ్జా కు గురైన భూమిని కాపాడేందుకు 22 కుల సంఘాల నాయకులు పోరాటం చేస్తూ ఉంటే వారికి అండగా నిలవాల్సిన నాయకులు,ప్రభుత్వ అధికారులు వ్యతిరేకంగా నిలబడడం చాలా బాధాకరమని, హిందూ స్మశాన వాటికను పరిరక్షించేందుకు పోరాటం చేస్తున్న 22 కుల సంఘాల నాయకులకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. చనిపోతే ఆరడుగుల స్మశాన భూమిని కూడా కబ్జా చేయడం చాలా దుర్మార్గమనే ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే,ప్రభుత్వాధికారులు స్పందించి స్మశాన వాటికను ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకొని స్మశాన వాటిక భూమి రక్షించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.



# రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలి

**: వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలి**



**ఆత్మకూరు,మే31,ప్రభాతవార్త:** రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి, వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, కేవికే శాస్త్రవేత్తలు సుధాకర్‌లు సూచించారు. శనివారం మండలంలోని నల్లకాల్వ, వడ్లరామాపురం, సిద్ధపల్లె గ్రామాలలో వ్యవసాయ పరిశోధన మంత్రిత్వ శాఖ, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సలహాలు, పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలన్నారు. మొక్కజొన్న, కంది, వరి, మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు విత్తన శుద్ధి తెగుళ్లు, పురుగు మందుల యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సహాయకులు బి ఆంజనేయ, వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిర్సి ఏఓ హేమలత, సహాయ పట్టు పరిశ్రమ సహాయకులు నాగేంద్ర, డిఆర్సి బిటిఎం ఉమామహేశ్వరి, నల్లకాల్వ సర్పంచ్ వెంకటరమణ, రైతులు అస్రప్‌అలి, ఏఈఓ లతమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**- పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సేవలు మరువలేనివి**

**దేవనకొండ, మే31, ప్రభాతవార్త;** మండలంలోని జిల్లెడబుడకల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీనివాసులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.వి.రమణరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది స్థానిక కార్యాలయంలో పదవీ విరమణ పొందిన శ్రీనివాసులను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో శ్రీనివాసులు పని చేశాడన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆయన శేష జీవితం బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాసులకు కక్కుర్తి పడుతున్న.. కొందరు వైసిపి కౌన్సిలర్లు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** మున్సిపాలిటీలోని కొందరు అధికారులు పై స్థాయి లో ఉండే అధికారులు మా బంధువులే ఉన్నారని నీకు పనులు చేయించే పూచి మాదని కొందరు వైసిపి నాయకులతో లో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇందుకు నిదర్శనం గత ఆరు నెలలుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల తీర్మానాలను గత ఆరు నెలలుగా వాయిదా వేస్తూ శనివారం జరిగిన కౌన్సిల్లో ఆమోదం చేయడంతో పలు అనుమానాలకు దారితీసింది. కౌన్సిలింగ్ నందు తీర్మాయనమైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కొరకు పంపించాలి అనంతరం ఈ 53 మంది పరిశుద్ధ కార్మికులను ప్రభుత్వ నియమా నిబంధనలతో మున్సిపాలిటీ అధికారులతో నియమించబడతారు కానీ ప్రస్తుతం ఆదోని మున్సిపాలిటీ చైర్మన్ మా పార్టీ వారే మేము చెప్పిన వారికే వారికి పనులు వస్తాయి మేము చెప్పిన వారినే విధుల్లో చేర్చుకోవడం జరుగుతుందని అమాయక ప్రజలతో మాయమాటలు చెబుతున్న వైయస్సార్ పార్టీలో కొందరు నాయకులు రు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ కొందర అమాయక ప్రజల దగ్గర నుంచి కొందరు నాయకులు అధికారులు కలిసి ప్రజల సొమ్ము చేసుకుంటున్నారు సమాచారం :మున్సిపాలిటీలో మాకు బంధువులు ఎవరూ లేరు. వసూళ్ల విషయం మా దృష్టికి రాలేదు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ. మున్సిపాలిటీలో పై స్థాయి అధికారి నాకు తెలుసని కొందరు అధికారులు కౌన్సిలర్లు కలిసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల దగ్గర నుంచి మరియు కాంట్రాక్టు దగ్గర నుంచి కూడా కమిషనర్ పేరు వాడుకొని డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న వస్తున్న ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ కృష్ణను ప్రభాతవార్త వివరణ కోరగా మున్సిపాలిటీలో నాకెవరూ బంధువులు లేరని వసూళ్ల విషయం తన దృష్టికి రాలేదని తెలిపారు

# వైసిపి రైతు విభాగం అధ్యక్షులుగా బైరాపురం రహమతుల్లా



**ఆత్మకూరు,మే31,ప్రభాతవార్త:** పట్టణ వైసిపి రైతు విభాగం అధ్యక్షులుగా బైరాపురం రహమతుల్లాను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో శ్రీశైలం మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి నియామకం చేయడంతో శనివారం బైరాపురం రహమతుల్లా పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట ఆత్మకూరు రైతు సేవ సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్ బాష, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు షేక్ బైరాపురం మహెబుబ్‌బాషా, మోమిన్ ఇసుప్, ఇబ్రహీం, ముర్తుజా, బెజ్జం నబిసా, జమల మహమ్మద్ హుసేన్, ముసలమడుగు రసూల్, కవ్వ ఖాదర్, రహ్మత్‌ఖాన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర యువజన విభాగం సెక్రటరిగా కురుపాటి విజయ్‌చౌదరి

**: మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాండురంగ చౌదరి ఆశయం నెరవేర్చిన విజయ్ చౌదరి**
**: మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి కృతజ్ఞతలు**



**ఆత్మకూరు,మే31,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా యువతను వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైసిపి రాష్ట్ర యువజన విభాగం సెక్రటరి, 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరికి కమిటిలో అవకాశం రావడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాండురంగ చౌదరి ఆశయాన్ని నెరవేరుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా యువజన విభాగంలో రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు రాడంపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు

**కొత్తపల్లె, మే 31, ప్రభాతవార్తః**
గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మరాదని అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ జయశేఖర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో గ్రామానికి చెందిన చాకలి మద్దిలేటి ఇంటి వద్ద అక్రమంగా అమ్మేందుకు నిల్వ ఉంచిన 23 క్వార్టర్ మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా నిర్వాహకుడినిఅదుపులోకి తీసుకొని కేసు నమోదుచేశామని వెల్లడించారు.

# ఘనంగా సచివాలయ వార్డు అడ్మిన్ పదవి విరమణ



**ఆళ్లగడ్డ, మే 31, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ మున్సిపల్‌పరిధిలోని ఎంపీడిఓ కార్యాలయ అవరణలోని ఒకటవ సచివాలయ వార్డు అడ్మిన్ జొన్న ప్రభాకర్ శనివారం పదవి విరమణ పొందారు. ఆయనను కుటుంబ సమేతంగా సచివాలయ సిబ్బంది శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, రామిరెడ్డి, పరిమళ, శిరిష, అజిత్, విఆర్వోలు ఓబులేసు, లక్ష్మినరసయ్య,సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ఒకరోజు ముందుగా ఇవ్వడం టిడిపికే సాధ్యం



**కర్నూలు అర్బన్, మే 31, ప్రభాతవార్తః** టిడిపి జాఫర్ ఆద్వర్యంలో కల్లూరు మండలం నెరవడ గ్రామంలో పెన్షన్లు పంపిణి చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో పెన్షన్లు ముందుగా అవ్వాతాతలకు వితంతువులకు వికలాంగులకు జూన్ 1 ఆదివారం అయినందున ఒకరోజు ముందుగా పింఛన్లు అందజేయడం జరిగిందని పింఛన్లు తీసుకున్నవారు హర్షం వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో నెరవాడ పంచాయితీకార్యదర్శి వరలక్ష్మీ, వెల్ఫేర్ అఫీసర్ లాలి బాష, టిడిపి నాయకులు కల్లూరు మండలం మార్కపురం టిడిపినాయకులు రామాంజనేయులు,మహమ్మద్ అలి, తిరుమలేష్, రాముడు, చాకలి వెంకమ్మ సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాల ద్వారానే రేషన్ బియ్యం పంపిణీ

**- తహసీల్దార్ ప్రసాద్‌రాజ్**



**దేవనకొండ, మే31, ప్రభాతవార్త;**
జూన్ నెల నుంచి రేషన్‌కార్డుదారులకు చౌక దుకాణాల నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ ప్రసాద్‌రాజ్ తెలిపారు. శనివారం మండలంలోని తెర్నెకల్, కరివేము గ్రామాల్లోని రేషన్ షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డుదారులు రేషన్ బియ్యం చౌక దుకాణాల నుంచి తెచ్చుకోవాలని తెలిపారు. చౌక దుకాణాల డీలర్లు కార్డుదారులతో తప్పనిసరిగా బయోమెట్రిక్ వేలి ముద్రలు వేయించుకోవాలని ఆదేశించారు. 60 సంవత్సరాల వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వోలు రాజన్న, షఫీ పాల్గొన్నారు.

# డీలర్లు నిత్యావసర వస్తువులు సకాలంలో అందచేయాలి

**: డిఎస్‌ఓ రఘువీర్**

**వెల్దుర్తి, మే 31,ప్రభాతవార్త :** డీలర్లు నిత్యావసర వస్తువులు సకాలంలో అందచేయాలని డిఎస్‌ఓ రఘువీర్ అన్నారు. వెల్దుర్తి తహసీల్దార్ కార్యక్రమంలో శనివారం డిఎస్‌ఓ రఘువీర్, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు శనివారం డీలర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అన్ని రేషన్ షాప్ లలో నిత్యావసర వస్తువులు జూన్ 1న ఆదివారం ఉదయం నుంచి ప్రారంభించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, డీటీ ధనుంజయ రెడ్డి, ఆ ర్ ఐ మంజుల, తదితరులు ఉన్నారు



# స్వర్ణామృత మందుతో పిల్లల ఆరోగ్యం మెరుగు....

- ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా - స్వర్ణామృతప్రాసనం మందుకు విశేష స్పందన
- 186 మంది చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ - దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందు వేసిన అవోపా సభ్యులు
- దాత కాకుబాళ్ నగేష్, అవోపా సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు



**ఆదోనిలీగల్, మే31, ప్రభాతవార్త;** స్వర్ణామృత మందును చిన్నారులకు వేయడం వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగవుతుందని, ఎదుగుదలకు దోహద పడుతుందని ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో శనివారం ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) వారిచే 12వ విడత స్వర్ణామృత ప్రాసనం మందును పంపిణీ చేశారు. దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందును వేశారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ అపురూప రోగనిరోధక స్వర్ణామృత ప్రాసనం మందును 186 మంది చిన్నారులకు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఈ మందు వేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచడానికి, మేధాశక్తిని, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని, మానసిక ఎదుగుదలను పెంచడానికి దోహద పడుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తాను పుట్టిన ప్రాంతమైన ఆదోని ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజలకు ఆరోగ్యపరంగా సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. అవోపా సభ్యుల సమన్వయంతో ముందుకెళ్తానని చెప్పారు. ఈ సందర్భంగా అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ దాత కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు మెగా వైద్యశిబిరాలు, చిన్నారులకు స్వర్ణామృత ప్రాసనం మందును పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. మానవసేవే మాధవ సేవ అని, సాటి మనిషికి తమవంతుగా సాయపడేందుకు అవోపా ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. స్వర్ణామృత మందును వేయడం ద్వారా తమ పిల్లల ఆరోగ్యం మెరుగు పడిందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా దాత కాకుబాళ్ నగేష్‌కు ,అవోపా సభ్యులకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, డైమండ్ రఘు, సభ్యులు వెంకటేష్‌బాబు, రాజేష్ రాఘవేంద్ర, పి.రఘు, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, శ్రీదేవి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రేషన్ దుఖానాల దగ్గరే రేషన్ పంపిణీ



**గోనెగండ్ల, మే.31,ప్రభాతవార్త:** జూన్ నెల 1వ తేది నుంచి రేషన్ డీలర్లు రేషన్ షాపుల దగ్గర ప్రజలకు రేషన్ పంపిణీ చేయాలని తహశీల్దార్ కుమారస్వామి తెలిపారు.శనివారం గోనెగండ్లలోని తహశీల్దార్ కార్యాలయం నందు మండల రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వార రేషన్ సరుకుల పంపిణీని రద్దు చేసిందన్నారు.అందుచేత ప్రజలకు రేషన్ దుఖానాల దగ్గర నే రేషన్ పంపిణీ చేయాలన్నారు.ప్రతి నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు రేషన్ ప్రజలకు అందజేయాలని అన్నారు.అలాగే 5వ తేది లోపు 65ఏళ్ల దాటిన వృద్ధులకు,వికలాంగులకు ఇంటి దగ్గరకే రేషన్ అందించాలని ఆయన రేషన్ డీలర్లకు తెలిపారు.ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ప్రజలకు రేషన్ అందజేయాలని కోరారు.ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదు అందకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జనార్ధన్ రావు,పలు గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం



**పాములపాడు రూరల్, మే 31, ప్రభాతవార్తః** యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పాములపాడులో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడిఓ మండల స్థాయి అధికారులతో కలిసి యోగాసనాలు చేశారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ట్రైనర్స్ శివప్రసాద్, మల్లేశ్వరీ యోగాసనాలు వేయించి యోగా వల్ల కలుగు ప్రయోజనాలపై వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, ఏవో గాయత్రి, మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్‌రెడ్డి, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిరుద్యోగసమస్యలు చర్చింకపోవడం అన్యాయం

**-విద్యార్థిసంఘ నాయకులు జయరాజ్**



**చాగలమర్రి, మే 31, ప్రభాతవార్త;** కడప నగరంలో జరిగిన మహానాడు చర్చ కార్యక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుదో ్యగుల సమస్యలను చర్చించకపోవడం తీవ్ర అనా ్యయమని తెలుగురాష్ట్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇంద్లజయరాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎదురొ ్కంటున్న సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ విడుదల చేయాలన్నారు. పాఠశాలల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందజేయాలన్నారు. డిగ్రీ అడ్మిషన్‌లో ఆన్‌లైన్ విధానాని ్న రద్దు చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అధికఫీజులు వసూలుచేస్తుండటాన్ని నియంత్రించాలన్నారు. పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తూ వ్యాపారకేంద్రంగా చేస్తున్నారని, ఇటువంటి పాఠశాలలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘనాయకులు కేశవ, నరసింహ, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి క్షేత్రంలో గణపతి,బసవన్న,కామేశ్వరి విగ్రహాల ప్రతిష్ట



**ఆస్పరి,మే 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బినిగిరి గ్రామ కొండల్లోని శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీవంచ లింగేశ్వరస్వామి ఆలయప్రాంగణంలో ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు శ్రీతర్నగర్భ గణపతి, శ్రీకామేశ్వరీదేవి, పులివాహనం, నందీశ్వరుడు,శనగలబసవన్న దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన, రమాదేవి దంపతులు,గ్రామపెద్దలు తెలిపారు. 5న గురువారం ఉదయం బ్రహ్మాముహూర్థమున 3 గంటల నుండి 4వరకు సరియగు మేషలగ్న శుభపుష ్కరాంశమున యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు ప్రాణ ప్రతిష్ట ప్రతిష్టాంగ హోమములు,పూర్ణాహుతి, నేత్రోన్మీలనము,బలిహారణము,కలశ ఉద్వాసన దర్శనము తీర్థప్రసాద వినియోగం, మహాదాశ్వీర్వచనం, వేదపండితులు దత్తాత్రేయశాస్త్రి, రాజస్వామి, అనిల్‌స్వామి,సంతోష్‌స్వామి,బాలాజీస్వామి,అనంతశర్మ,తొగద్చేడు సిద్దరామయ్యస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు.అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని తెలిపారు.

# మైపర్‌లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం




**కర్నూలు విద్య, మే 31, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శనివారం జార్జ్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జార్జ్ 93వ జయంతి సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవంగా పాటించడం జరుగుతుంది. ఈసందర్భంగా జార్జ్ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని ప్రతిఒక్కరు కొనియాడారు. జార్జ్ గ్రూపుల డైరెక్టర్ రాజముండ్రి ముఖ్య అతిథిగా పాల్గొని జార్జ్ గారి విగ్రహానికి పూలమాలలతో అలంకరించి వారిని గుర్తుచేసుకున్నారు. వారియొక్క సేవలను ప్రతిఒక్కరు కొనియాడారు. ఈసందర ్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్షి , అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా గిరిజనుల అభివృద్ధికి కృషిచేయాలి



**తుగ్గలి,మే 31,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని సీనియర్ గిరిజన నేత మాజీ జడ్పీటిసి నారాయణ నాయక్ ఇటీవలలే రష్ట ప్రభుత్వ గిరిజన సలహ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వెంకటపతిని కోరారు. శనివారం కెపి గుడిసెలలోని వెంకటపతి నివాసానికి వెళ్ళి మర్యద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలతతో ఘనంగా సత్కారించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు తమ ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎంతో కీలకమైన గిరిజన అభివృద్ది సలహాకమిటీ మెంబర్‌గా రావడం హార్షణీయమన్నారు.. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రపభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన గిరిజనులకు అందేలా కృషి చేస్తానని, సి.ఎం.నారాచంద్రబాబునాయుడు గిరిజనుల అభివృద్ధికి కోసం ముందుంటారని, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ సహకారంతో పని చేస్తానని వెంకటపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిల సంఘం నాయకుడు రాజునాయక్, గిరిజన నాయకుడు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలి

**- కెఎంసి బ్రాంచిమేనేజర్‌కు ఎఐటియుసి వినతి**



**కల్లూరు, మే 31, ప్రభాతవార్త;** కర్నూలు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేసు ్తన్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్యకార్మికులకు వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కెఎంసి బ్రాంచిమేనేజర్ వై.రవికుమార్‌కు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, నగరకార్యదర్శి చంద్రశేఖర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగంమద్దులేటి, మునిసిపల్ నాయకులు బాబులాల్, ఎస్.సవారిలు వినతిపత్రాన్ని సమర్పి ంచారు. ఈ సందర్భంగా ఎఐటియుసి కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ కర్నూలు నగరపాలకసంస్థలో సుమారు 1300మంది కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్యకార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారికి నేటివరకు వ్యక్తిగత రుణాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్వ్యకార్మికుల వారి పిల్లల విద్య వివాహ, ఆరోగ్యసమస్యలు వ్యక్తిగత వివరాల కొరకై వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని బ్రాంచిమేనేజర్‌ను కోరారు.

# పింఛన్ల పంపిణిలో యువ నాయకుడు



**అవుకు రూరల్, మే 31, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామంలో శనివారం అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి పింఛన్ లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా యువ నాయకుడు ఉగ్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఒకటవతేది ఆదివారం కావడంతో మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి అంటే టిడిపి ప్రభుత్వమని ఆయన అన్నారు.

# ఎన్నికల హామిలను నేరవేర్చడంలో టిడిపి ప్రభుత్వం విఫలం



**వెలుగోడు, మే 31, ప్రభాతవార్తః** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తెలుగుదేశం నాయకులు పూర్తిగా విస్మరించి అన్నివిధాలుగా విఫలమయ్యారని వెలుగోడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసురత్నం పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అన్ని కార్పొరేషన్ల నుండి సబ్సిడీ రుణాలుఇసు ్తన్నట్లు ప్రచారం నిర్వహించి తీర చూస్తే కొండ తవ్వి ఎలుకను పట్టిన చందంగా మారిందని వెలుగోడు మండల యూత్ ప్రసిడెంట్ షంషీర్ అలి తెలిపారు. మండలానికి బీసీ, ఎస్టీ, ఎస్సీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అయాకేటగిరి వారికి 20 నుంచి 25 మందికి మాత్రమే చేయడం ఈప్రభుత్వానికి చెల్లిందన్నారు. శనివారం ఎస్సీసెల్ అధ్యక్షులు యేసు రత్నం, యూత్ ప్రసిడెంట్ షంషిర్ అలి పాత్రికేయులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత ్సరం కావస్తునా ్న వారు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఏవి అమలు కాలేదన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం ఇలాంటి ఏ పథకాలు కూడ అమలు చేయకుండా టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు మోసగించిందన్నారు. వాలంటరీ వ్యవస్థ రద్దుచేసి వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు కష్టాలు తెచ్చిపెట్టారన్నారు. ఇంటివద్దకు నిత్యావసర వస్తువుల పంపిణి వ్యవస్థను రద్దుచేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.

# పొగాకు ఉత్పత్తుల సేవల వల్ల ప్రమాదకర వ్యాదులు వస్తాయి



**కర్నూలు హాస్పిటల్, మే 31, ప్రభాతవార్తః** పొగాకు తాగడం వల్ల క్యాన్సర్, పొగాకు ఉత్పత్తుల సేవల వల్ల ప్రమాదకర వ్యాధులు వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శాంతికళ అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత ్సవం సందర ్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ఆశా కార్యకర్తలతో, కార్యాలయ సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ర్యాలీని జిల్లా వైద్యశాఖాధికారి డా.శాంతికళ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత ్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామని అందులో భాగంగా ఈసంవత ్సరం పొగాకు వినియోగంపై పరిశ్రమ ఉపయోగించే మోసపూరిత ప్రణాళికలను బహిర్గతం చేయడం అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర ్వహించడం జరిగిందని తెలిపారు. పొగుకు ఉత్పత్తుల చట్టం ప్రకారం బస్టాండ్, రైల్వేస్టేషన్, మార్కెట్, విద్యాసంస్థలు, సినిమాహాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు రద్దీగా ఉంటే ప్రాంతాల్లో పొగతాగడం నిషేదం అని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అసం క్రమిత వ్యాధుల విభాగం అధికారి డాక్టర్ శైలేష్ కుమార్, వివిధ విభాగపు అధికారులు డాక్టర్ నాగప్రసాద్, డాక్టర్ రఘు, డాక్టర్ ఉమ, డాక్టర్ రామ శిరిష, డాక్టర్ నిషి గ్రేస్, డెమో శ్రీనివాసులు శెట్టి, డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికసంఖ్యలో వాసాపురం వెంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన భక్తులు



**రుద్రవరం, మే 31, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రుద్రవరం-అప్పనపల్లె గ్రామాల ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం వెంకేటశ్వరస్వామికి శనివారం అధికసంఖ్యలో భక్తులు పూజలు నిర్వహిచారు. ఆలయప్రధాన అర్చకులు వారణాసిగోపిశర్మ ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి, పలు జిల్లాల నుంచి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయనిర్వహకులు శింగతల మధుసూదన్‌యాదవ్, ఎల్‌వి.రంగనాయకులుశెట్టి, కానాల ఈడిగనరసింహులు తీర్థప్రసాదాలను అందజేసి అల్పాహారం ఏర్పాటుచేశారు. ఈ ఆలయం దినదినాభివృద్ది చెందుతూ భక్తుల కోరికలు తీర్చే స్వామిగా, భక్తుల పాలిట కొంగుబంగారం అయ్యారని అర్చకులు తెలిపారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంతో శోభాయనంగా స్వామి విరాజిల్లుతూ కొలువైనట్లు ఆయన తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు-ప్రిన్సిపాల్



**నందికొట్కూరు,మే 31,ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని మనం చేసిన ఉద్యోగ భాధ్యతలే స్థిరస్థాయిగా నిలుస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత అన్నారు. శనివారం కళాశాలలో వాణిజ్య విభాగంలో అధ్యాపకురాలుగా పని చేస్తున్న డా.ఎం.అమరావతి పదవి విరమణ సంర్భంగా కళాశాల సిబ్బంది ఆమెను దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఓఏసి కో-ఆర్డినేటర్ డా.ఎం.పరిమళదేవి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విదా ్యర్థులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**తుగ్గలి,మే 31,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ప్రభుత్వ రేషన్ షాప్ డీలర్లు పాలాభిషేకం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పగిడిరాయి సుంకన్న,గౌరవ అధ్యక్షుడు ఎర్రగుడి చంద్రశేఖర్‌యాదవ్ మాట్లాడుతు ఎన్నో ఏళ్ళ నుండి ఉన్న డీలర్ల వ్యవస్థను గత ప్రభుత్వం ఎండియు వాహనాలు ద్వారా ప్రజలకు రేషన్ ఇచ్చారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఎండియుల ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం తిరిగి డీలర్ల వ్యవస్థ ద్వారా రేషన్, నిత్యావసర వస్తువులు అంధిచేందుకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీర్లుల రామచంద్రా రెడ్డి,గౌకన్న, తిమ్మప్ప, రామచంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి, రంగా నాయకులు, బసవరాజు, రంగస్వామి పాల్గొనా ్నరు.

# ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా సి.మంజునాథ్‌కు పదోన్నతి

**- హర్షం వ్యక్తం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ సభ్యులు**



**కౌతాళంరూరల్, మే31, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్ కౌతాళం మండలానికి చెందిన చిగిలి మంజునాథ్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జర్నలిస్టు సెల్ (ఎన్‌హెచ్ఆర్‌పీసీ ) కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించారు. ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఛైర్మన్ ఆకె.కంబగిరిస్వామి అధికారికంగా పదోన్నతి కల్పించి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ కర్నూలు జిల్లా ఛైర్మన్ టి.అంజనయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వ మానవహక్కుల పరిరక్షణలో భాగంగా రాజ్యాంగంలోని చట్టాలను అందరికీ అవగాహన కల్పిస్తూ కర్నూలు జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం అందరికీ అందుబాటులో ఉండి న్యాయ సలహాలు, సూచనలు ఇస్తూ సంస్థ నియమ, నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని, ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన సంస్థ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా పదోన్నతి కల్పించడం జరిగిందన్నారు. పదోన్నతి పొందిన సి.మంజునాథ్ మాట్లాడుతూ తనకు పదోన్నతి కల్పించిన ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సంస్థ తరపున న్యాయ సలహాలు, సూచనలు తెలియజేస్తానని చెప్పారు. మంజునాథ్‌కు జిల్లా జనరల్ సెక్రటరీగా పదోన్నతి పొందడం పట్ల ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# నరసాపురంలో ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవం




**రుద్రవరం, మే 31, ప్రభాతవార్త:** మండలంలోని నరసాపురంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని వైద్యాధికారి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డా.బాబు పొగాకు వలన కలిగి నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డా.బాబు మాట్లాడుతూ పొగాకు మన శరీరంలో ప్రతి అవయవాన్ని నాశనం చేస్తుందన్నారు. చుట్ట, బీడి సిగరెట్, గుట్క సేవించడం వల్ల క్యాన్సర్‌తో పాటు దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయన్నారు. ఊపిరితిత్తులు, రక్తక్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్, ప్లీహం క్యాన్సర్, ఫ్లేగుక్యాన్సర్, గర్భాశయముఖద్వార క్యాన్సర్, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమపానం వల్ల గుండెజబ్బులు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యనిపుణులు, సూపర్‌వైజర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**చాగలమర్రి, మే 31, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు యోగసనాలు చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించు కుని శనివారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నా యన్నారు. ఇందులో భాగంగా మండలపరిషత్ సమావేశ ప్రాంగణంలో యోగసనాలు నిర్వహించారు. మనోధైర్యం, పట్టుదల యోగాతో సాధ్యమమని అన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలన్నారు. యోగా కార్యక్రమంలో యోగానందు శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ విష్ణుప్రియ, తేజస్విని, మండలపరిషత్ సిబ్బంది, సచివాలయసిబ్బంది, జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమకుసాగు నీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలం



**కొత్తపల్లె, మే 31, ప్రభాతవార్త:** రాయలసీమకు సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని రాయ లసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం మండలంలోని సప్తనదులు సంగమేశ్వరంలో సిద్దేశ్వర అలుగు ప్రజాశంకుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈసభకు సిద్దేశ్వర అలుగు ప్రాజెక్టు నిర్మాణాన్ని డిమాండ్ చేస్తు రాయలసీమ సాగునీటి సమితి పిలుపుమేరకు పెద్ద సంఖ్యలో రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాల నుండి రైతులు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత హైదరాబాద్‌కేంద్రంగా పరిపాలన చేయకుండా అమరావతి కేంద్రంగా నిధులన్ని అక్కడే ఖర్చుచేయడంతో రాష్ట్రం దివాళ తీసుకువచ్చే పరిస్థితులను సృష్టించారన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపలేదని దుయ్యబట్టారు. రాయలసీమలో ప్రతిఎకరానికి నీరు అందిస్తామని అందుకు తగ్గట్టుగా బ్లూ ప్రింట్ తయారుచేశామని ప్రకటించిన ముఖ్యమంత్రి తమదగ్గర వున్న ఆ బ్లూ ప్రింట్ ద్వారా ఏవిధంగా నీరు ఇస్తారో రాయలసీమ సమాజానికి చూపాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం వేలాది భూములను త్యాగం చేసిన నిర్వాసితుల ప్రతిఇంతికి ఉద్యోగభద్రత కల్పిస్తామని హామిఇచ్చి నాలుగు దశాబ్దాలు అయినా నేటికి ఉద్యోగాలు ఇవ్వలేదని దీనికి పాలకులు సిగ్గుపడాలన్నారు. పట్టిసీమ పూర్తిచేసి రాలయసీమకు నీళ్లు ఇస్తామని చెప్పిన పాలకులు అవి మరిచి నేడు గోదావరి బనాకచర్ల అంటూ మరో కొత్తనాటకానికి తెరలేపుతూ మరోసారి రాయలసీమ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు లేవంటూ పాలకులు అమరావతి ప్రాంతంలో ఐకానిక్ టవర్ల కోసం వేలాది కోట్లు ఖర్చుచేస్తున్నారని ఇది రాయలసీమ ప్రాంతం పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాయలసీమ పట్ల నిరంకుశ వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో ప్రతిపల్లె, ప్రతి గడప తిరిగి ప్రభుత్వతీరును ప్రజలకు తెలుపుతామన్నారు. ఈబహిరంగ సభకు హిందూపురం చైతన్య సొసైటి అధ్యక్షులు గంగిరెడ్డి, సామాజిక రాయలసీమ వేదిక కన్వీనర్ డా.నాగన్న, వీరసం నాయకులు వరలక్ష్మి, పినాకపాని అనంతపురం ఓపిడిఆర్ రామ్‌కుమార్, భారతీయ కిసాన్‌సంఘం కడప జిల్లా నాయకులు గొల్లల్ల సహదేవరెడ్డి, సిపిఎం రాజశేఖర్, మహిళాహక్కుల వేదిక నాయకులు మణెమ్మ, వీరితోపాటు అనేక ప్రజా సంఘాలు, మహిళలు, రైతులు వేలాది మంది పాల్గొన్నారు

# ఘనంగా వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ట



**ప్యాపిలి మే 31ప్రభాతవార్త:** మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో శనివారం శ్రీ వేణు గోపాల స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వితంతు మహిళలకు ఆసరాగా ప్రతి నెల ప్రభుత్వం నాలుగు వేల రూపాయలను పింఛన్ అందిస్తున్నదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావుయాదవ్, ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, తోప్పెల శ్రీనివాసులు, బత్తుల రమేష్ రెడ్డి, గడ్డం ప్రసాదరెడ్డి, ఖాజాపిరా, గొల్ల రామ్మోహన్, ఎస్కె.వలీ, రాంభూపాల్, ఎంపీడీవో శ్రీనివాస రావు, తాహసిల్దార్ భారతి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీశైల మల్లన్న సన్నిదిలో అసెంబ్లి స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**శ్రీశైలంప్రాజెక్టు, మే31, ప్రబాతవార్త**

శ్రీశైల మల్లన్న దర్శనార్థమై వనివారంనాడు ఏపి అసెంబ్లి స్పీకర్ అయ్యన్న పాత్రుడు శ్రీశైలంకు చేరుకున్నారు. వీరికి అతిథిగృహం వద్ద శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామి, అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

## శ్రీశైలంలో ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణి



**శ్రీశైలంప్రాజెకు ట్టు, మే31, ప్రబాతవార్త**

శ్రీశైలంలోని మేకల బండ చెంంచుకాలనీలో శనివారంనాడు ఎన్.టి.ఆర్ భరోసా పెన ్షన్లను పంపిణి చేయడం జరిగింది. మేకలబండ చెంచుకాలనీలో నంద్యాల జిల్లా కేక్టర్ రాజకుమారి ఘనియా, జేసి విష్ణుచరణ్, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు సంయుక్తంగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్స్‌న్లలు పంపిణి చేయడం జరిగింది. పేదల పేన్స్‌న్ల పంపిణి కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు కొనసాగింపుత జరుగు తుండడంతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రన్నబీమా.. నిరుపేదలకు వరం

**- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం.మే 31,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్నబీమా పథకం నిరుపేదలకు ఓవరం లాంటిదని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన పద్మశాలి శారదమ్మ అనేమహిళ గత జనవరి నెలలోరోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. మృతి చెందిన మహిళ చంద్రన్నబీమా పథకంలో సభ్యురాలుగా ఉన్నందున ప్రభుత్వం తరుపున మహిళ కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. ఈ చెక్కును రాఘవేంద్రరెడ్డి మహిళ కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కావున అర్హులైన ప్రతిఒక్కరు చంద్రన్నబీమా పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రాఘవేంద్రరెడ్డికి మహిళ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇశ్రాయేలు, నాగరాజు, గోపాల్, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, రజాక్, కబడ్డీ జిల్లా అధ్యక్షులు చావడి వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు చంద్ర, లక్ష్మయ్య, సిఐ రామాంజులు, పంచాయతీ కార్యదర్శి స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికపై మరోమారు వివాదం

**- రోడ్డుపై బైఠాయించిన దళితులు**



**మంత్రాలయం, మే 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామ స్మశాన వాటికపై శనివారం మరోమారు వివాదం నెలకొంది. శుక్రవారం గ్రామానికి చెందిన కురువ రాముడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రాముడు మృతదేహాన్ని ఖననం చేయడానికి ప్రయత్నించగా మాఇళ్ళవద్ద శవాలను ఖననం చేయడానికి లేదంటూ దళితులు అడ్డుకున్నారు. అయితే గ్రామానికి చెందిన బిసి కులాలవారు అందరూ ఇక్కడే ఖననం చేస్తామంటూ పట్టుబట్టారు. దళితులు సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ట్రాఫిక్‌జాం కావడంతో మంత్రాలయం పోలీసులు రంగప్రవేశం చేశారు. దళితులతో చర్చించారు. డిఎస్‌పి, సబ్‌కలెక్టర్‌తో చర్చించి త్వరలోనే స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో దళితులు ఆందోళన విరమించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తారా లేక ఇలాగే వదిలేస్తారా వేచిచూడాలిసిందే.

# ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం

- ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదు
- ప్రతిపక్షాలే టార్గెట్‌గా రెడ్‌బుక్ రాజ్యాంగం
- ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్‌ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి




**చాగలమర్రి, మే 31, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్‌ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి విమర్శించారు. పట్టణంలోని మహబూబ్‌కాలనీలో ఉన్న వైకాపా కార్యాలయంలో ఆయన శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంగులబ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు మరచి రెడ్‌బుక్ రాజ్యాంగంతో కేవలం ప్రతిపక్షాలపై గురిపెట్టారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై తీర్మానం కాకుండ మహానాడులో వారి సొంతపదవులపై తీర్మనాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హామీలు ఇవ్వడం, వెన్నుపోటు పొడవడం తెలుగుదేశంపార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. వారి కుటిల రాజకీయానికి త్వరలోనే చరమగీతం పాడే రోజులు ఉన్నాయన్నారు. జూన్4న ఆళ్లగడ్డలో నిర్వహిస్తున్న వెన్నుపోటుదినం ర్యాలీకి మండలం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వెన్నుపోటు ర్యాలీపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్‌బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, జగదీశ్వరరెడ్డి, చక్రంబీడి షబ్బీర్, వెంకటరమణ, రమణగుప్తా, శేషరమేష్, లక్ష్మిరెడ్డి, బాలబుజ్జి, ఖాదర్‌బాష, షబ్బీర్, గణేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రెండవ గేట్ ఓపెన్



**కర్నూలు హాస్పిటల్, మే 31, ప్రభాతవార్త:**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులు ఎటువంటి ఇబ్బంది పడరాదన్న సదుద్దేశ్యంతోఆసుపత్రి రెండవ గేట్‌ను ఓపెన్ చేస్తున్నామని దీంతో కొంత ట్రాఫిక్ సమస్యపరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు అన్నారు. రోగులకు వేగంగా మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంగా సోమవారం నుండి ఆసుపత్రి రెండవ గేటు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో పార్కింగ్ స్థలాలు లేక కొన్ని ఏళ్లుగా రోగులు వైద్యసిబ్బంది ఇబ్బందిపడుతున్నారని ఇక పార్కింగ్ సమస్య తలెత్తరాదని పార్కింగ్ స్థలాలు కూడ గుర్తించామని వాటిని అభివృద్ధి చేసిన తరువాత అందుబాటులోకి తీసుకోస్తామని వెల్లడించారు. రోగికి ఐడి కార్డు వివిధ వ్యాధుల నిమిత్తం వచ్చేరోగులకు ఆయుష్మాన్ భారత్, హెల్త్ ఐడికార్డు, అధార్‌కార్డు లింక్‌అయిన ఫోన్ వారి వెంట తీసుకురావాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన యుహెచ్‌ఐడి నంబర్ ద్వారా వారి హెల్త్ కార్డు పర్మినెంట్ ఐడి ద్వారా వారికి ట్రీమ్‌మెంట్ త్వరగా అందుతుందన్నారు. ప్రజలను మీడియా ద్వారా కోరారు. రోగికి వచ్చిన వ్యాధి చికిత్స వివరాలు, రక్తయూరిన్ పరీక్షలు తదితర అంశాలను అన్‌లైన్‌లో నమోదు అవుతాయన్నారు. దీంతో సదరురోగి ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లినా యూహెచ్‌ఐడి కార్డునంబర్ ద్వారా కంప్యూటర్‌లో వివరాలుంటాయన్నారు. ప్రతి పిహెచ్‌లో కూడ ఐడికార్డును రూపొందిస్తారని అక్కడికి వెళ్లి ఐడికార్డు తయారుచేయించుకుంటే మేలని ఇక్కడికి వచ్చి ఇబ్బంది పడరాదన్నారు.

## డ్రైనేజి వ్యవస్థపై, ట్రాఫిక్ నియంత్రణపై కమిటీ ఏర్పాటుతో చర్యలు



**ఆళ్లగడ్డ, మే 31, ప్రభాతవార్త:**

ఆళ్లగడ్డ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని సంబంధిత అధికారులతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ పోలీస్‌డిపార్టుటు కలిసి ఐదు మందితో కమిటీ ఏర్పాటుచేసుకొని డ్రైనేజి వ్యవస్థలో అటంకాలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ ఆళ్ళగడ్డ మున్సిపాలిటి పరిధికి సంబంధించి ట్రేడ్ లైసెన్సులు, వాటర్ ట్యాక్స్‌లు, ఇంటి పన్నులు, రూం రెంట్లు ప్రతిఒక్కరు చెల్లించి మున్సిపాలిటికి సహకరించాలని ఏవరు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అలాగే పట్టణంలో మటన్ విక్రయించేవారు బయట తోపుడుబండ్లపై విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వారికి నిర్దేశించిన మటన్ మార్కెట్‌లోనే విక్రయాలు జరగాలన్నారు. అలాగే పట్టణంలో అవులు, పందులు, కుక్కలు ఎక్కువగా తిరడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటియజమానులకు అవగాహన కల్పించాలని వారు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకొని అయినా ప్రజలకుఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మన్ రామలింగారెడ్డి, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కమిషనర్ కిశోర్ సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది

# ప్రజలు చట్టాల గురించి తెలుసుకోవాలి : సీనియర్ సివిల్ జడ్జి శ్రీవల్లి



**ఆదోనిలీగల్, మే31, ప్రభాతవార్త;**

గ్రామాల్లోని ప్రజలు చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీవల్లి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని నారాయణపురం, ధణాపురం గ్రామాల్లో మండల న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. విద్యాహక్కు చట్టం, ఉచిత న్యాయ సహాయం, వినియోగదారుల హక్కుల చట్టం, ప్రామిసరీ నోట్ గురించి తెలియజేశారు. కోర్టుల్లో రాజీ కాదగిన కేసులకు ప్రతి మూడు నెలలకోసారి జాతీయ మెగా లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చున్నారు. ఇందులో చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, విడాకుల కేసులు, మోటార్ వాహనాల యాక్సిడెంట్ కేసులు తదితర కేసులు ఉంటాయన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లోకేష్‌కుమార్, బాలకృష్ణ, శ్రీధర్, సుబ్బన్న, నాగరాజు, కళ్యాణ్‌రెడ్డి, ఇస్వీ పోలీసు హెడ్‌కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు సుదర్శన్, వీరభద్ర, రామకృష్ణ, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# వెన్నుపాటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**వెలుగోడు, మే 31, ప్రభాతవార్త:** జూన్ 4న ఆత్మకూరు పట్టణంలో జరుగు వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అదేశాల మేరకు జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవంలో భాగంగా శనివారం వెలుగోడు పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఏ ఒక్కహామి నెరవేర్చకపోవడంతో వెన్నుపాటు దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, వంగాల నాగేశ్వర్‌రెడ్డి, ఇలియాస్ ఖాన్, బోగోలు శివశంకర్ నాయుడు, శంషీర్ అలి, యేసురత్నం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పంపిణి చేసి శభాష్ అనిపించుకున్న సిఎం



**ఆళ్లగడ్డ, మే 31, ప్రభాతవార్త:**

ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పంపిణి చేయడమే కాకుండా ఒకటోవతేది ఆదివారం వస్తే ఒకరోజు ముందుగా 31వతేదినే పెన్షన్లు పంపిణి చేసి శభాష్ అనిపించుకున్న నాయకుడు ఎవరన్నా వున్నారంటే అది సిఎం చంద్రబాబు నాయుడే అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు శనివారం మున్సిపాలిటి పరిధిలోని చింతకుంట్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పాల్గొని పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెన్షన్లు తీసుకున్న మహిళలు సిఎం చంద్రబాబు నాయుడును సొంత కొడుకుకంటే ఎక్కువగా చుసుకుంటున్నారన్నారు. అలాగే మహిలందరు సైడ్ కాల్వలు సిమెంటు రోడ్లు అడగడం జరిగిందని త్వరలో అడిగినవన్ని చేస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ఆగష్టు 15 నుంచి ప్రారంభమవుతుందని అలాగే తల్లికి వందనం ఎంతమంది పిల్లలుంటే అందరికి త్వరలో వస్తుందని ఆమె తెలిపారు.

## స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఎమ్మిగనూరు



**ఎమ్మిగనూర్ రూరల్ మే 31 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరును మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో ను ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మున్సిపల్ కమిషనర్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఈ సందర్భంగా కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పనులు క్లీన్ అండ్ గ్రీన్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ,తాగునీటి సౌకర్యం మొదలగునవి పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. కమిషనర్ బృందం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా వారి స్వగృహం నందు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజాఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని మరింత అంకితభావంతో పనిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి



**ఆదోనిలీగల్, మే31, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలోని సబ్‌జైలును శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి సందర్శించారు. ఖైదీల వివరాలను, వారికి అందుతున్న సేవలపై జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. క్షణికావేశంలో జైలుకు వచ్చి ఉంటారని, ఇకనైనా మంచి నడవడికను నడుచుకోవాలన్నారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించారు. ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయ సేవాధికార సంస్థ వారిని సంప్రదించాలని సూచించారు. ఈయన వెంట సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, డా.శ్రీవిష్ణు, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు సూపరింటెండెంట్, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన సచివాలయసిబ్బంది

**చాగలమర్రి, మే 31, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం సామాజిక పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం సెలవు కావడంతో ముందస్తుగా శనివారం పెన్షన్లను పంపిణీ చేశామన్నారు. వృద్దులు, వికలాంగులకు, వితంతువులకు, వివిధ రకాల వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశామనారు. లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి సచివాలయసిబ్బంది వేలిముద్రల ఆధారంతో తనిఖీ చేసి పంపిణీచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.